# క్షమించు మిత్రమా!



**సి.యస్.చంద్రశేఖర్**

"సార్!
మిమ్మల్ని మేడం గారు పిలుస్తున్నారు." రిసెప్షన్ హాలులో కూర్చుని వున్న రామకృష్ణతో ప్యూను చెప్పాడు.

"ఏ మేడం?"

"జనరల్ మేనేజరు గారు" ఎదురుగా వున్న గ్లాస్ ఛాంబర్ వైపు చూపిస్తూ అన్నాడు.

రూంలో అడుగు పెట్టిన రామకృష్ణను "రండి. కూర్చోండి" అని ఆహ్వానించింది జయంతి.

"ఇంటర్వ్యూకు వచ్చారా?"

అవునన్నట్టు తలూపాడు.

"నేను గుర్తున్నానా?"

"గుర్తున్నారు."

"నేను ఏరి కోరి మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానని మా తల్లిదండ్రుల్ని మీ ఇంటికి పంపాను. కాని మీరు నన్ను తిరస్కరించారు. గుర్తుందా?"

"నేను మిమ్మల్ని గాని, మీ సంబంధాన్ని గాని తిరస్కరించలేదు. అప్పుడే పెళ్ళి చేసుకోనని చెప్పాను. ఉద్యోగం లేకుండా భార్య జీతం మీద ఆధారపడి బ్రతకడం నాకిష్టం లేక అలా అన్నాను."

"చదువుకున్నారు. ఉద్యోగం దొరక్కుండా పోతుందా?"

"మీ సంబంధం వచ్చిన మూడేళ్ళకు నాకు స్థిరమైన ఉద్యోగం దొరికింది."

"మీరు మా సంబంధం ఒప్పుకొని వుంటే మా నాన్నగారు ఆ రోజే మీకు ఎక్కడో ఒక చోట ఉద్యోగం చూపించేవారు."

"మా నాన్నగారు కూడా ఆ పని చేసేవారే. నేనే వద్దన్నాను. ఉద్యోగం స్వశక్తితో సంపాదించుకోవాలన్నది నా ఉద్దేశం."

"మీ ఉద్దేశం ఏమైనా కావచ్చు. కాని నన్ను మాత్రం చాలా అవమానపరచారు. ఆ పాపం మిమ్మల్ని ఇంకా వెంటాడుతున్నట్లుంది. ఇప్పుడు మీరు ఉద్యోగం చేయటం లేదా?"

"చేస్తున్నాను. ఓ ఫార్మాస్యూటికల్ కంపెనీలో."

"పెళ్ళైందా?"


అయిందన్నట్లు తలూపాడు.

"మీ భార్య చదువుకుందా?"

"చదువుకుంది."

"ఉద్యోగం చేస్తుందా?"

"ఒక రకంగా ఉద్యోగమే!"




# మహారాష్ట్రలో స్త్రీలు కోర్టు ఫీ కట్టనవసరం లేదు



శ్రీమతి ఉషా బద్రి పూనావాల్లా, వేరొకనిపై రూ.50 లక్షలకు పరువు నష్టం దావా వేసింది. ఈ దావా పూనా కోర్టులో వేయబడింది. ఎందుకో! రోటరీ క్లబ్‌లో ఒక సభ్యునికి తనపై చెడుగా రాసినందుకు. దావా కోర్టు ఫీ కట్టకుండా వేయబడింది. ప్రతివాది ఈ విషయంలో అభ్యంతరము తెలుపగా జడ్జి కోర్టు ఫీ కట్టమని ఆదేశించారు.

మహారాష్ట్ర ప్రభుత్వము ఒక నోటిఫికేషను1.10.1994న విడుదల చేసింది. ఆదేమంటే! ఆ రాష్ట్రంలోని స్త్రీలు, సివిల్, ఫ్యామిలీ లేక క్రిమినల్ కోర్టులో వేసే ఏదైనా దావాలు, అప్లికేషన్లు, పిటీషన్లు, మెమోరాండములు (అప్పీలు) లేక ఇతర దస్తావేజులపై కోర్టు ఫీ కట్టనవసరం లేదని. ఈ మినహాయింపు 1.భరణం, 2. ఆస్తి తగాదాలు, 3. విడాకులు మరియు 4. వైలెన్స్ కేసులకు మాత్రమే వర్తిస్తుంది. దీని ప్రకారం కోర్టు ఫీ కట్టనవసరం లేదనేది శ్రీమతి ఉష వాదన. తన కేసు హింస (వైలెన్స్) నిర్వచనంలోకి వస్తుంది అన్నది ఆమె. పరువు నష్టం హింస క్రిందకు రాదు. కనుక కోర్టు ఫీ కట్టాలన్నది ప్రతివాది వాదన.

ఈ కేసు బాంబే హైకోర్టుకు చేరింది. పరువు నష్టం హింస (వైలెన్స్) నిర్వచనం క్రిందకే వస్తుందన్నది హైకోర్టు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను, లోగడ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును, యుఎన్ఒ తీర్మానాలను చర్చించిన మీదట బాంబే హైకోర్టు తన తీర్పును ఇచ్చింది.

పర్యవసానంగా వాది వేసిన రూ.50/- లక్షల దావాపై కోర్టు ఫీ కట్టనవసరం లేదు. (ఇంత వెసులు బాటు ఆ.ప్ర.స్త్రీలకు వున్నట్లు తెలియటం లేదు)

(ఎఐఆర్ 2002 బాంబే 292) ❋

---

"పాపం. ఎలా కాపురం చేస్తుందో ఇన్ని ఇగోలున్న మీతో. ఐ పిటీ హర్!" అని "మీకు ఫోన్ వుందా?" అని అడిగింది.

"ఉంది."

"ఫోన్ నెంబర్ ఇచ్చి వెళ్ళండి. సెలక్ట్ అయితే మీకు ఫోన్ చేసి చెప్తాను. ఇంటర్వ్యూ బోర్డులో నేనూ వున్నాను" అంది.

ఫోన్ నెంబర్ చెప్పాడు. పేపరు మీద రాసుకున్న నెంబర్‌వైపు చూస్తూ "అరె! ఈ ఫోన్ నెంబరు మా ఎం.డి నీరజగారిది" అంది ఆశ్చర్యంగా జయంతి.

"ఆవిడ నా భార్య. ఈ రోజు ఇంటర్వ్యూలు వున్నాయని నన్ను సహాయానికి పిలిచింది" అంటూ కదిలాడు.

రామకృష్ణ తన చెంపమీద బలంగా కొట్టినట్లు ఫీలయింది జయంతి. వెంటనే ఆమెకు అతన్ని దెబ్బ తియ్యాలన్న ఆవేశం కూడా వచ్చింది.

"హుం అవసరాన్ని బట్టి ఆదర్శాలు మార్చుకునే మనుషులు మీరు. పేరుకు ఓ ఉద్యోగం చేస్తున్నారు ప్రజలకు భార్య మీద ఆధారపడి బ్రతకడం లేదు అని చెప్పుకోవడానికి. కాని ఆవిడ వల్ల వచ్చే కార్లు, బంగళాలు, సుఖాలు మాత్రం కావాలి మీకు."

"మీరు ఇక్కడ జి.ఎం.గా చేరి ఎన్ని రోజులయింది?" తలుపు దగ్గర నిలబడి అడిగాడు రామకృష్ణ.

"వారం రోజులయింది" ఎందుకన్నట్లు ఆశ్చర్యంగా చూస్తూ చెప్పింది.

"ఈ సంవత్సరం ఎం.డి. యాన్యువల్ రిపోర్ట్ చదివారా?"

"సగం చదివాను. ప్రాఫిట్స్, ఖర్చులు అవన్నీ చూశాను."

"ఒకసారి పూర్తిగా చదవండి. ముఖ్యంగా చివరి మూడు పేజీలు" అని వెళ్ళిపోయాడు.

వెంటనే ఫైలింగ్ క్యాబినెట్ తెరచి డైరెక్టర్స్ రిపోర్ట్ అని రాసి వున్న ఫైలు తీసి చివరి మూడు పేజీలు చదవసాగింది.

"ఈ సంవత్సరం మన కంపెనీ అత్యధిక లాభాలు గడించడానికి కారణమైన ప్రతి ఒక్క ఉద్యోగికీ నా అభినందనలు తెలుపుతున్నాను. మరో మంచి వార్త ఏమిటంటే లెక్కలు వక్రీకరించకుండా పూర్తి టాక్సు కట్టినందుకు గవర్నమెంటు నుంచి ప్రశంసాపత్రం కూడా మన సంస్థకు లభించింది.

ఇకపోతే ఈ సంవత్సరం నుంచీ కంపెనీ లాభాలన్నీ సొసైటీ వెల్ఫేర్ ఫండ్ అని ఒక ఫండ్ క్రియేట్ చేసి అందులో జమ చేయబడుతుంది. మన రాష్ట్రంలో ప్రతిభ ఉండీ చదువుకోవడానికి డబ్బులు లేనివాళ్ళకూ ఈ ఫండ్ సహాయం చేస్తుంది. అటువంటి వారిని గుర్తించడానికి సంస్థ కొంతమందికి ఉద్యోగాలిచ్చి ఈ పని అప్పగిస్తుంది. వారి జీతభత్యాలు ఫండ్ నుంచే చెల్లింపబడుతుంది.

నా భర్త ఉద్యోగం చేస్తున్నారు కనుక, ఆయన సంపాదన మా సంసారానికి సరిపోతుంది కనుక ఇక నుంచీ ప్రతి నెలా నా జీతం సంస్థ అభివృద్ధికై పాటుపడే ఉద్యోగులలో ఒక్కొక్కరిని ఒక్కో నెల ఎంపిక చేసి వారికి బహుమతిగా ఇవ్వబడుతుంది.

చివరగా- అనుక్షణం నాకు తోడుగా ఉంటూ ఇన్ని నిర్మాణాత్మకమయిన ఆలోచనలను నాకందించిన నా భర్త రామకృష్ణగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను."

ఫైలు మూసేసి అలాగే కూర్చుండిపోయింది జయంతి. తను ఇన్ని మాటలన్నా కోపం తెచ్చుకోకుండా తన మాటలకు జవాబులు మాటలతో కాక తను చేసే మంచి పనులతో జవాబు చెప్పిన రామకృష్ణ నిజంగా గొప్పవాడు. చిన్న సహాయం చేస్తేనే పదిమందికీ గొప్పగా చెప్పుకొనే మనుషులున్న ఈ లోకంలో ఇంత చేస్తూ కూడా నిండుకుండలా తొణకని రామకృష్ణ దంపతులు అభినందనీయులు. భార్యను హింసించైనా డబ్బు కోసం పుట్టింటికి తరిమే అత్యాశాపరులున్న ఈ లోకంలో భార్య వల్ల వచ్చిన లక్షల ఆదాయాన్ని ప్రజాహిత కార్యాలకు వినియోగించడానికి నిర్ణయించిన రామకృష్ణ ఆదర్శనీయుడు.

ఆ తర్వాత నీరజ, రామకృష్ణలతో పాటు జయంతి కూడా ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆమెతో అసలేమీ జరగనట్లే నవ్వుతూ మాట్లాడుతున్న రామకృష్ణ స్థితప్రజ్ఞత ఆమెనెంతో ఆశ్చర్యపరిచింది. ఇతనికి భార్యగానే అక్ఖర్లేదు. ఓ స్నేహితురాలిగా వున్నా తను ఎంతో నేర్చుకోవచ్చు. అంతగా ప్రభావితం చేయగలడు రామకృష్ణ తన మంచితనంతో అనుకుంది.

ఇంటర్వ్యూ అయ్యాక రామకృష్ణను క్షమాపణ అడగటానికి గబగబా బయటకు వచ్చింది. అప్పటికే రామకృష్ణ తన స్కూటర్‌పై వెళ్ళిపోతున్నాడు.

ఈసారి కలిసినప్పుడు రామకృష్ణను క్షమించమని అడగాలి. అతను తప్పకుండా తనను క్షమిస్తాడు. క్షమించే హృదయం లేనివాడు అంత గొప్పవాడు కాలేడు అనుకుంది జయంతి. ❋